

# పాహి పాహి గజాననా..

- వైభవంగా కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు
- మండపాల్లో ప్రత్యేక పూజలు, మహా అన్నదానాలు

Festival Special



**జనగామ, మన చౌరాస్తా :** గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వాడవాడలా ఏర్పాటుచేసిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని కురుమవాడలో శ్రీసాయి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం శనివారం లంబోధరుడికి ఎంతో ప్రీతికరమైన గరిక పూజ కార్యక్రమం నిర్వహించారు.

**బాలాజీ నగర్‌లో** వినాయక మిత్ర బృందం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దీపోత్సవం నిర్వహించారు. శివలింగం, ఓం, స్వస్తిక్ ఆకారంలో పూలతో, ప్రతిమలతో అలకరించి దీపాలు వెలిగించి దీపారాధన చేశారు.

నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం చందుపట్లలో వివేకానంద యువజన మండలి ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు.

**జనగామ జిల్లా కేంద్రంలోని** గుండ్లగడ్డ గణేష్ మండపంలో గణపతి పూజకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దయాకర్, టీఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో గణేష్ మండపాలను ఎమ్మెల్యే పల్లా సందర్శించారు.

**అంబేద్కర్‌నగర్‌లో** ఆంజనేయస్వామి దేవాయంలో జరిగిన పూజా కార్యక్రమంలో కూడా పల్లా పాల్గొన్నారు. ఆయన వెంట కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, పేర్ని స్వరూప, కాలనీ వాసులు గుండెల్లి శ్రీనివాస్, మల్లేశ్, మాధవ్, రమేశ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లాను శాలువాతో సన్మానించారు. 18వ వార్డులోని వినాయకుడి గుడిని దర్శించుకున్న ఆయనను దేవాలయానికి రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని అర్చకులు కోరగా, వచ్చే ఏడాది రోజున రేకుల షెడ్డు కిందనే పూజలు జరుపుకుందామని హామీ ఇచ్చారు. అనంతరం వాసవి ఫార్మసీ కాలేజీ యాజమాన్యం ప్రసాద్ ఎమ్మెల్యేను సన్మానించారు.

















